Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 30] AMARAVATI, WEDNESDAY, 21st SEPTEMBER, 2022.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 21st September, 2022.

### L. A. Bill No. 30 of 2022

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY ACT. 2014 AND THE ANDHRA PRADESH METROPOLITAN REGION AND URBAN DEVELOPMENT AUTHORITIES ACT, 2016.**

Be it enacted by the Legislature of the State oJ Andhra Pradesh in the Seventy-third Year of the Republic oJ India as follows

**1.** (1) This Act may be called the Andhra Pradesh Capital Regional Development Authority and the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities (Amendment) Act, 2022. Short title and commencement.

(2) Section 2(1), (2) (a) and (3) of this Act shall be deemed to have come into force with effect on and from the 30.12.2014.

(3) Section 2 (2) (b) and (c) of this Act shall be deemed to have come into force with effect on and from 10.03.2020.

(4) Remaining provisions shall be come into force on such date as the Government may, by notification, appoint,-

Amendment of Section 2. Act No. 11 of 2014.

**2.** In the Andhra Pradesh Capital Region Development Authority Act, 2014,-

(1) in section 2, after clause (22), the following explanation shall be inserted, namely, -

**"Explanation** — The phrase social housing for economically weaker sections includes any scheme of Government or Union of India to provide house sites for construction of houses thereon and shall be so construed wherever occurring under the Act, Rules and regulations framed there under.".

Amendment of Section 41.

(2) in section 41,-

(a) for sub-section(l),the following shall be substituted, namely, -

(1) "The Authority may,

(i) on a reference from the Local body concerned or Special officer or person in-charge on behalf of a local body where elected body does not exist or

(ii) on its own, or

(iii) on an application from a land owner make such modifications to the sanctioned perspective plan, Master Plan and Infrastructure Plan, or Area Development Plan or Zonal Development Plan as it thinks fit and which in its opinion are necessary.

(b) in sub-section (3), after the word "public" the following shall be inserted, namely,-

"and also the local body concerned (wherever modification is proposed suomotu by the authority).".

(c) after sub-section (5), the following shall be added, namely,-

(6). All modifications to the sanctioned development plans gazette notified under Section 41(4) shall be deemed to have been undertaken in pursuance of .Section 41(1) as amended under this amendment Act.".

(3) in sub-section (1) of section 53, after clause (d) the following "Explanation" shall be inserted namely,-

"**Explanation** — The phrase affordable housing for the poor includes any scheme of Government or Union of India to provide house sites for construction of houses thereon and shall be so construed wherever occurring under the Act, Rules and regulations framed thereunder:

Provided that all the citizens of the State would be entitled to be beneficiaries of the scheme for affordable housing in the capital city subject to eligibility and the same shall not restricted to the villagers covered by capital city or capital region area."

**3.** In the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Act, 2016, in section 15, - Amendment of Section 15. Act No. 5 of 2016.

(l) for sub-section (1), the following shall be substituted, namely, -

"(1) The Authority or the Government may,-

(i) on a reference from the Local body concerned or Special officer or person in-charge on behalf of a local body where elected body does not exist or

(ii) on its own, or

(iii) on an application from a land owner make such modifications to the sanctioned perspective plan, Master Plan and Infrastructure Plan, or Area Development Plan or Zonal Development Plan as it thinks fit and which in its opinion are necessary.".

(2) in sub-section (3), after the word "public", the following shall be inserted, namely, -

"and also the local body concerned (wherever modification is proposed suomotu by the authority).".

## STATEMENT OF OBJECTS AND REASONS

The provisions of APCRDA Act initially repealed under Act 27/2020 stood revived by Act No. 11/2021 as it stood as on 27.12.2021. Prior to its repeal under Act 27/2020 various activities under the Act including the notification of Master Plans of the Capital City had been concluded. Construction of houses for the poor in the form of allocation of built-up flats had also been initiated. The Act had been amended in 2018 vide Act No. 1/2018 for better achieving the objectives initially envisaged under the provisions of the Act. The Development Plan (Master Plan) of the Capital City initially notified on 23.2.2016 was modified on certain occasions.

On each occasions, the modification was initiated suo-motu by the authority without there being a reference from the local body. Accordingly, a preliminary notification was issued on 10.3.2020 in Andhra Pradesh Gazette No.355 proposing modification of the Sanctioned Plan, suo-motu.

The same was challenged in W.P.No.8472/2020 and the Hon'ble High Court was initially suspended the operation of the above Notification. In the final judgment in the said Writ Petition Nos.8472/2020, 932/2020, 933/2020, PIL No.7/2020 and 153/2020 as a part of the common judgment of the High Court in W.P.No. 13203/ 2020 and batch, dated 3.3.2022 the Hon'ble High Court framed Point No.7 as under:

"Whether the State is competent to modify the Master Plan without any reference from the local authority."

The Hon'ble High Court was pleased to hold that there is no power to suo-motu amend/modify the Master Plan under the provisions of the CRDA Act, without reference made by the local authority concerned.

In order to validate the amended Master Plans, so amended suo-motu, in the certain instances and also to further to validate the initiation of the process leading to the A.P. Gazette Notification No.355, dated 10.3.2020, certain sections are required to be amended with retrospective effect i.e., the date of coming into force of the AP CRDA Act, 2014 being 30.12.2014 and 10.03.2020 and provide for validation of the same by the proposed sections of the Act. The same would be a legitimate exercise of the legislature removing the basis of any judgment of

the Hon'ble Court and validation of actions taken earlier, with retrospective effect is held to be available to the Legislatures by the Hon'ble Supreme Court and the Honourable High Court, in various judgments. Sections 2(22), 41(1), 41(3) and 53(1) does not permit changes in the Master Plans.

Further, the provisions of the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authority Act, 2016 enabling suo- motu modification of the notified Development Plan/Master Plan are also required to be amended suitably.

Accordingly, the Government have decided to amend the proposed sections suitably.

The Bill seeks to give effect to the above decisions.

**AUDIMULAPU SURESH,**
MINISTER FOR MUNICIPAL ADMINISTRATION
& URBAN DEVELOPMENT

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (4) of the Bill authorize the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such, the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**AUDIMULAPU SURESH,**
MINISTER FOR MUNICIPAL ADMINISTRATION &
URBAN DEVELOPMENT

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Capital Region Development Authority and the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities (Amendment) Bill, 2022, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**AUDIMULAPU SURESH,**
MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT

**P. BALAKRISHNAMACHARYULU,**
*Secretary to State Legislature.*

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2022, సెప్టెంబరు నెల, 21వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2022 లోని 30వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014 మరియు ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల చట్టము, 2016ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై మూడవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల (సవరణ) చట్టము, 2022 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఈ చట్టములోని 2(1), 2(ఎ) మరియు (3) పరిచ్ఛేదము 30-12-2014వ తేదీన మరియు అట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

(3) ఈ చట్టములోని 2(2)(బి) మరియు (సి) పరిచ్ఛేదము 10-03-2020వ తేదీన మరియు అట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

(4) మిగిలిన నిబంధనలు, ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014లో,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 2014లోని 11వ చట్టము.

(1) 2వ పరిచ్ఛేదములోని ఖండము (22) తరువాత ఈ క్రింది విశదీకరణను చొప్పించవలెను, అదేదనగా,-

"విశదీకరణ - ఆర్థికంగా బలహీన వర్గాలకు సామాజిక గృహ నిర్మాణం అనే పదబంధంలో, ఇళ్ళ స్థలాలను సమకూర్చుటకు, వాటిపై గృహాలను నిర్మించుటకు ఈ ప్రభుత్వము లేదా కేంద్ర ప్రభుత్వమునకు చెందిన ఏదేని పథకము చేరియుండును మరియు అది ఈ చట్టము, దాని క్రింద రూపొందించిన నియమములు మరియు నిబంధనల క్రింద ఎక్కడ ఉన్నదో అక్కడ ఆ విధముగా అన్వయించుకొనవలెను.".

(2) 41వ పరిచ్ఛేదములో,- 41వ పరిచ్ఛేదమునకు సవరణ.

(ఎ) ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

(1) "ప్రాధికార సంస్థ,

(i) సంబంధిత స్థానిక సంస్థ లేదా ఎన్నికైన సంస్థ లేని చోట స్థానిక సంస్థ తరపున ప్రత్యేక అధికారి ఇన్‌ఛార్జీగా ఉన్న వ్యక్తి చేసిన నిర్దేశముపై; లేదా

(ii) సొంతంగా, లేదా

(iii) భూ యజమాని చేసిన దరఖాస్తుపై, మంజూరైన దీర్ఘదర్శి ప్రణాళిక, బృహత్తర ప్రణాళిక మరియు మౌలిక సదుపాయముల కల్పన ప్రణాళిక, లేదా ప్రాంతాభివృద్ధి ప్రణాళిక, లేదా జోనల్ అభివృద్ధి ప్రణాళికకు, అది సముచితమని భావించునట్టి మరియు అవసరమని అభిప్రాయపడినట్టి మార్పులను చేయవచ్చును.".

(బి) ఉప-పరిచ్ఛేదము (3)లో "పబ్లిక్" అను పదము తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"మరియు సంబంధిత స్థానిక సంస్థ కూడా (ప్రాధికార సంస్థ తనంతతానుగా మార్పును ప్రతిపాదించినచోట).".

(సి) ఉప-పరిచ్ఛేదము (5) తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను, అదేదనగా,-

"(6) 41(4) పరిచ్ఛేదము క్రింద గెజెటులో అధిసూచించిన మంజూరైన అభివృద్ధి ప్రణాళికలకు అన్ని మార్పులు, ఈ సవరణ చట్టము క్రింద సవరించినట్లుగా 41(1) పరిచ్ఛేదమును అనుసరించి చేసినట్లుగా భావించవలెను.".

(3) 53వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో ఖండము (డి) తరువాత ఈ క్రింది "విశదీకరణ"ను చొప్పించవలెను, అదేదనగా,-

"**విశదీకరణ** - పేదవారి కోసం, భరించగలిగే గృహ నిర్మాణం అను పదబంధంలో ఇళ్ళ స్థలాలను సమకూర్చుటకు, వాటిపై గృహాలను నిర్మించుటకు ఈ ప్రభుత్వము లేదా కేంద్ర ప్రభుత్వమునకు చెందిన ఏదేని పథకము చేరియుండును మరియు అది ఈ చట్టము, దాని క్రింద రూపొందించిన నియమములు మరియు నిబంధనల క్రింద ఎక్కడ ఉన్నదో అక్కడ ఆ విధముగా అన్వయించుకొనవలెను:

అయితే, అర్హతకు లోబడి రాజధాని నగరంలో భరించగల గృహ నిర్మాణము కొరకు గల పథకములో లబ్ధిదారులుగా ఉండుటకు రాష్ట్రంలోని పౌరులందరూ హక్కు కలిగి ఉందురు మరియు అది రాజధాని నగరం లేక రాజధాని ప్రాంతంలోని గ్రామస్తులకు పరిమితం చేయకూడదు.".

15వ పరిచ్ఛేదమునకు సవరణ. 2016లోని 5వ చట్టము.

3. ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల చట్టము, 2016లోని 15వ పరిచ్ఛేదములో,-

(1) ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(1) ప్రాధికార సంస్థ లేదా ప్రభుత్వము,-

(i) సంబంధిత స్థానిక సంస్థ లేదా ఎన్నికైన సంస్థ లేనిచోట స్థానిక సంస్థ తరఫున ప్రత్యేక అధికారి లేదా ఇన్‌ఛార్జీగా ఉన్న వ్యక్తి చేసిన నిర్దేశముపై, లేదా

(ii) సొంతంగా, లేదా

(iii) భూ యజమాని చేసిన దరఖాస్తుపై, మంజూరైన దీర్ఘదర్శి ప్రణాళిక, బృహత్తర ప్రణాళిక మరియు మౌలిక సదుపాయముల కల్పన ప్రణాళిక లేదా ప్రాంతాభివృద్ధి ప్రణాళిక లేదా జోనల్ అభివృద్ధి ప్రణాళికకు అది సముచితమని భావించినట్టి మరియు అవసరమని అభిప్రాయపడినట్టి మార్పులను చేయవచ్చును.".

(2) ఉప-పరిచ్ఛేదము (3)లో "పబ్లిక్" అను పదము తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

"మరియు సంబంధిత స్థానిక సంస్థ కూడా (ప్రాధికార సంస్థ తనంతతానుగా మార్పును ప్రతిపాదించిన చోట).".

## ఉద్దేశాలు - కారణాలు

2020లోని 27వ చట్టము క్రింద మొదటిగా రద్దయిన ఏపిసిఆర్‌డిఏ చట్టములోని నిబంధనలు 27-12-2021 నాటికి సదరు చట్టము ఎలా ఉన్నదో అలాగే 2021లోని 11వ చట్టము ద్వారా తిరిగి పునరుద్ధరించబడింది. 2020లోని 27వ చట్టము క్రింద దాని రద్దుకు పూర్వము రాజధాని నగర బృహత్ ప్రణాళిక అధిసూచనతో సహా ఆ చట్టము క్రింద అనేక కార్యకలాపాలను పూర్తిచేయడం జరిగింది. నిర్మిత ఫ్లాట్లను కేటాయింపు రీతిలో పేదవారికి గృహాలను నిర్మించడం కూడా ప్రారంభించుట జరిగింది. సదరు చట్టములోని నిబంధనల క్రింద ప్రథమంలో ఉద్దేశించిన లక్ష్యాలను ఇంకా బాగా సాధించడానికై ఆ చట్టమును 2018లో 1/2018 చట్టము ద్వారా సవరించడమైనది. 23-02-2016న మొదటిగా అధిసూచించబడిన రాజధాని నగర అభివృద్ధి ప్రణాళిక (మాస్టర్‌ప్లాన్)ను కొన్ని సందర్భాలలో మార్పు చేయడం జరిగింది.

ప్రతి ఒక సందర్భంలోనూ స్థానిక సంస్థ నుండి సంప్రదింపు లేకుండానే ప్రాధికార సంస్థ తనంతట తానుగా మార్పును ప్రారంభించింది. ఆ ప్రకారంగా, మంజూరైన ప్లానుకు మార్పును ప్రతిపాదిస్తూ ఆంధ్రప్రదేశ్ గెజెటు నెం.355లో 10-03-2020న ఒక స్వయం ప్రేరిత ప్రారంభిక అధిసూచనను జారీచేయడమైనది.

డబ్ల్యు.పి.నెం.8472/2020లో దానిని సవాలు చేయడం జరిగింది మరియు గౌరవనీయ ఉన్నత న్యాయస్థానము పై అధిసూచన అమలును ప్రారంభంలో తాత్కాలికంగా నిలిపివేసింది. ఉన్నత న్యాయస్థానము, 03-03-2022వ తేదీన డబ్ల్యు.పి.నెం.13203/2020 మరియు దానికి చెందిన బ్యాచ్ పిటిషన్లలో తన ఏక తీర్పులో భాగంగా సదరు రిట్‌పిటిషన్ నెం.లు 8472/2020, 932/2020, 933/2020, పిల్ నెం.7/2020 మరియు 153/2020లలోని అంతిమ తీర్పులో ఈ క్రింది 7వ అంశాన్ని రూపొందించింది:

"స్థానిక ప్రాధికార సంస్థ నుండి ఏ విధమైన సంప్రదింపు లేకుండా బృహత్ ప్రణాళికను మార్పు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వమునకు అర్హత ఉన్నదా."

సంబంధిత స్థానిక ప్రాధికార సంస్థ నుండి సంప్రదింపు లేకుండా సిఆర్‌డిఏ చట్టములోని నిబంధనల క్రింద బృహత్ ప్రణాళికను తనంత తానుగా సవరించుటకు/మార్పు చేయుటకు అధికారము లేదని ఉన్నత న్యాయస్థానము అభిప్రాయపడింది.

కొన్ని సందర్భాలలో అట్లు స్వయం ప్రేరితంగా సవరించబడిన బృహత్ ప్రణాళికలకు శాసనమాన్యతను కలిగించడానికి మరియు 10-03-2020వ తేదీగల నెం.355 ఆంధ్రప్రదేశ్ గెజెటు అధిసూచనకు దోహదపడిన ప్రక్రియకు కూడా శాసనమాన్యతను కలిగించడానికిగాను కొన్ని పరిచ్ఛేదములను పూర్వ వర్తింపుతో, అంటే ఆంధ్రప్రదేశ్ సిఆర్‌డిఏ చట్టము, 2014 అమలులోనికి వచ్చిన తేదీ 30-12-2014 మరియు 10-03-2020 నుండి సవరించి ఈ చట్టములో ప్రతిపాదించిన పరిచ్ఛేదముల ద్వారా వాటికి శాసనమాన్యతను కల్పించవలసి ఉంది. అది, గౌరవ న్యాయస్థానం యొక్క ఏదేని తీర్పు ప్రాతిపదికన తొలగించడం

మరియు పూర్వ వర్తింపుతో ఇంతకు ముందు తీసుకొనిన చర్యలకు శాసనమాన్యతను కల్పించడం, శాసనసభకు ఒక చట్టబద్ధమైన ప్రక్రియ అవుతుందని గౌరవ సర్వోన్నత న్యాయస్థానము మరియు గౌరవ ఉన్నత న్యాయస్థానము అనేక తీర్పులలో తెలియజేసిన అభిప్రాయము శాసనసభలకు అందుబాటులో ఉన్నది. 2(22), 41(1), 41(3) మరియు 53(1) పరిచ్ఛేదములు బృహత్ ప్రణాళికలో మార్పులను అనుమతించవు.

అంతేకాకుండా, అధిసూచించబడిన అభివృద్ధి ప్రణాళిక/బృహత్ ప్రణాళికను స్వయం ప్రేరితంగా మార్పు చేయుటకు వీలుకల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2016లోని నిబంధనలను కూడా తగిన విధముగా సవరించవలసి ఉన్నది.

తదనుసారముగా, ప్రభుత్వము ప్రతిపాదిత పరిచ్ఛేదములను తగిన విధముగా సవరించవలెనని నిర్ణయించినది.

పై నిర్ణయాలను అమలుచేయుటకు ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

**ఆదిమూలపు సురేష్**
పురపాలక మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(4) వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

**ఆదిమూలపు సురేష్**
పురపాలక మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ మహానగర ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల (సవరణ) బిల్లు, 2022ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ఆదిమూలపు సురేష్
పురపాలక మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.